సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

RNI APTEL / 2018/76380

SK1 one NEWS HD

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 28 | పేజిలు : 08, వెల రూ. 2 రూ/ | శనివారం 18-04-2026

★రిజర్వేషన్ బిల్లు అడ్డుకుని జాతికి ద్రోహం చేశారు

★"జూన్ నాటికి వందశాతం చెత్తను సేకరించి వ్యర్థాలను సంపదగా మారుస్తాం.

★మహిళల్ని ఓటు అడిగే పార్టీలు వారి సాధికారతను ఎలా అడ్డుకుంటాయి

★గత పాలకులు రాష్ట్రాన్ని చెత్త కుప్పగా మార్చేశారని, 15 నెలలుగా ఈ చెత్తను శుభ్రం చేసేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నామని సీఎం చంద్రబాబు అన్నారు.

★నిడదవోలు సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగించారు.

★మన ఇల్లు, మన పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని మనం అంతా శ్రద్ధ వహించాలని ఆయన పిలుపునిచ్చారు.

★ప్రతీ నెలా మూడో శనివారం ఒక థీమ్‌తో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు.

★ఈ వారం జల హారతి- జలధార థీమ్‌తో కార్యక్రమాన్ని చేస్తున్నామని తెలిపారు

★వంద రోజుల కార్యాచరణ ద్వారా భూగర్భజలాలు పెంచటంతో పాటు స్వచ్ఛమైన వాతావరణం సాధిద్దామని పిలుపునిచ్చారు.

★గత పాలకులు ఎక్కడపడితే అక్కడే చెత్త వదిలేసి భూగర్భ జలాలలను కూడా కలుషితం చేసిందన్నారు.

## చెత్త కుప్పగా మార్చేశారు..

# శుభ్రం చేస్తున్నాం

**మహిళలకు తీరని అన్యాయం.. ఇది జాతి విద్రోహం**

**మన ఇల్లు, మన పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి**

**మహిళా బిల్లును అడ్డుకోవటం ప్రజాస్వామ్య చరిత్రలో బ్లాక్ డే**

గత పాలకులు రాష్ట్రాన్ని చెత్త కుప్పగా మార్చేశారని, 15 నెలలుగా ఈ చెత్తను శుభ్రం చేసేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నామని సీఎం చంద్రబాబు అన్నారు. నిడదవోలు సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. మన ఇల్లు, మన పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని మనం అంతా శ్రద్ధ వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతీ నెలా మూడో శనివారం ఒక థీమ్‌తో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఈ వారం జల హారతి- జలధార థీమ్‌తో కార్యక్రమాన్ని చేస్తున్నామని తెలిపారు. మిగతా 2లో



## మీ స్థాయికి దిగజారలేను: ప్రకాశ్ రాజ్‌కు నాగబాబు కౌంటర్



❋పవన్ కల్యాణ్‌పై ప్రకాశ్ రాజ్ చేసిన వ్యాఖ్యలకు గట్టిగా బదులిచ్చిన నాగబాబు

❋తల్లి అంత్యక్రియల్లో ఆమె నమ్మకాన్ని గౌరవించారని గుర్తు చేసిన వైనం

❋నాస్తికత్వం అంటే హేతుబద్ధమైన ఆలోచన కానీ, విశ్వాసాలను గేలిచేయడం కాదని స్పష్టీకరణ

❋హిందూమతం నాస్తికత్వాన్ని కూడా గౌరవిస్తుందని నాగబాబు వ్యాఖ్య

❋మీతో వాదనకు దిగడం అంటే స్థాయిని తగ్గించుకోవడమేనని ఘాటుగా స్పందించిన నాగబాబు

ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్‌పై జనసేన ఎమ్మెల్సీ, మెగా బ్రదర్ నాగబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జనసేన అధినేత మిగతా 2లో

## 'రేవంత్‌తో టీడీపీ ఎంపీల భేటీ ఆంతర్యం ఏమిటి?'




ꕤముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బంధాలు, అనుబంధాలు అందరికీ తెలిసినవే అంటూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి విమర్శించారు.

ꕤచంద్రబాబు పగలు బీజేపీతో.. సాయంత్రం కాంగ్రెస్‌తో దోస్తీ చేస్తూ ఉంటారని ఎద్దేవా చేశారు.

ꕤఇలాంటి ద్వంద్వ వైఖరి వలన రాష్ట్రం తీవ్రంగా నష్టపోతుందని లేళ్ల అప్పిరెడ్డి మండిపడ్డారు.

తాడేపల్లి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బంధాలు, అనుబంధాలు అందరికీ తెలిసినవే అంటూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి విమర్శించారు. చంద్రబాబు పగలు బీజేపీతో.. మిగతా 2లో

## హోర్ముజ్ తెరుచుకోవడంపై జిన్‌పింగ్ చాలా సంతోషంగా ఉన్నారు



●హోర్ముజ్ జలసంధి తెరుచుకోవడంపై చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ చాలా సంతోషంగా ఉన్నారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు.

హోర్ముజ్ జలసంధి తెరుచుకోవడంపై చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మిగతా 2లో

## అమెరికా దిగ్బంధనం కొనసాగితే హర్మూజ్‌ను మళ్లీ మూసేస్తాం



●హర్మూజ్‌పై నౌకా దిగ్బంధనం కొనసాగిస్తామన్న ట్రంప్

●దిగ్బంధనం ఎత్తేయకుంటే జలసంధిని మళ్లీ మూసేస్తామని ఇరాన్ హెచ్చరిక

●వాణిజ్య నౌకల కోసం మార్గం తెరిచామంటూ ఇరాన్ ప్రకటన

●సోషల్ మీడియా కాదు, క్షేత్రస్థాయే నిర్ణయిస్తుందన్న ఇరాన్ పార్లమెంట్ స్పీకర్

హర్మూజ్ జలసంధిపై అమెరికా, ఇరాన్ మధ్య మాటల యుద్ధం మరోసారి తీవ్రస్థాయికి చేరింది. హర్మూజ్‌పై అమెరికా నౌకా దిగ్బంధనం పూర్తి స్థాయిలో కొనసాగుతుందని మిగతా 2లో

## " యుద్ధాలు చేయడానికి బిలియనల్ కొద్ది డబ్బు ఖర్చు చేసే వారి వల్ల ప్రపంచం నాశనమవుతోంది.



●ట్రంప్‌నకు... పోప్ చురకలు

●పోప్ లియో మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు.

●యుద్ధాలు చేయడానికి బిలియన్ల ఖర్చు చేసి కొద్ది మంది నియంతల వల్ల ప్రపంచ తీవ్ర వినాశనానికి గురవుతుందన్నారు.

పోప్ లియో మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. యుద్ధాలు చేయడానికి బిలియన్ల ఖర్చు చేసి కొద్ది మంది నియంతల వల్ల ప్రపంచ తీవ్ర వినాశనానికి గురవుతుందన్నారు. మిగతా 2లో

## వైఎస్ఆర్ ఆశయాలకు

# జగన్ తూట్లు పొడిచారు

**దత్తపుత్రుడు జగన్ గారి తెర తొలగింది: షర్మిల**

●NDA పక్షాన నిలబడినందుకు జగన్ సిగ్గుపడాలి: వైఎస్ షర్మిల

●లోక్ సభలో వీగిపోయిన రాజ్యాంగ సవరణ బిల్లు

●ఆ బిల్లును అడ్డుకుని ఏం సాధించారంటూ కాంగ్రెస్ సహా విపక్షాలను ప్రశ్నించిన జగన్

●జగన్ పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల



వైసీపీ అధ్యక్షుడు జగన్ పై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీజేపీతో జగన్ అక్రమ పొత్తు బట్టబయలైందని, విపక్షం ముసుగులో మిగతా 2లో

## సింహం బయటకు వస్తుంటే గుంటనక్కల గుండెల్లో దడ పుడుతోంది



ఎన్ని కుట్రలు చేసిన సభ విజయవంతం చేస్తాం.. కేటీఆర్

కేసీఆర్ సభకు వస్తున్నారని తెలిసి ప్రభుత్వం కుట్రలకు తెరలేపుతోందని విమర్శ

కేసీఆర్ జగిత్యాల వస్తున్నారనగానే రేవంత్ రెడ్డి మేడిగడ్డ పర్యటనకు వెళుతున్నారని ఆగ్రహం

కేసీఆర్ సభ అనేసరికి రోడ్లను తవ్వుతున్నారని విమర్శ

జగిత్యాల నుంచి బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

సింహం బయటకు వస్తుందంటే గుంటనక్కల గుండెల్లో మిగతా 2లో

## దక్షిణాదిపై విపక్షాల దెబ్బ..

# జనాభా లెక్కలతో రాష్ట్రాలకు అన్యాయం!

**రూ.16 కోట్ల ఇంజెక్షన్ తో పునర్జన్మ...**

●ఆర్టికల్ 81.. పెరగనున్న ఇబ్బందులు


●అభివృద్ధి చేస్తే నష్టపోవాలా?

●చిన్నారి పునర్విక ప్రాణాలు కాపాడిన మంత్రి నారా లోకేష్

●అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారి పునర్విక

●రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్ ఒక్కటే మార్గం

●ప్రజల సాయంతో రూ.10 కోట్లు, మిగిలిన మొత్తానికి లోకేష్ హామీ



దేశంలో నియోజకవర్గాల పునర్విభజన, రాజ్యాంగ సవరణ బిల్లులను ప్రతిపక్షాలు అడ్డుకోవడంపై ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా మండిపడ్డారువిపక్షాల తీరు వల్ల దక్షిణాది రాష్ట్రాలతో పాటు ఈశాన్య, మిగతా 2లో

## మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం అవసరం



❖లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ అమలుకు సంబంధించిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు విచారం వ్యక్తం చేశారు.

❖ఈ పరిణామం దురదృష్టకరమని, మహిళలకు చట్టసభల్లో సముచిత స్థానం కల్పించే ప్రయత్నానికి ఇదో ఎదురుదెబ్బ అని ఆయన అభిప్రాయపడ్డారు.

లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ అమలుకు సంబంధించిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై మిగతా 2లో

➢జర్నలిస్టులు పూడి శ్రీహరి, కేవీఆర్‌పై కేసులను ప్రస్తావించిన జగన్

➢ఇది రెడ్‌బుక్ పాలనకు నిదర్శనమంటూ చంద్రబాబుపై ధ్వజం

➢చంద్రబాబు రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నారు

➢సీఎం చంద్రబాబు తమ ఉద్దేశంలో పరిపాలన అంటే ప్రశ్నించే గొంతుకలకు సంకెళ్లు వేయడమా? అని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రశ్నించారు.

➢జర్నలిస్టు, వైసీపీ నేత పూడి శ్రీహరి శ్రీవారి అరెస్ట్ నేపథ్యంలో ఆయన మండిపడ్డారు.

➢ప్రభుత్వ అవినీతి అక్రమాలను జర్నలిస్టులు ప్రశ్నిస్తే అదేమైనా దేశ ద్రోహమా? అని జగన్ నిలదీశారు.

➢తెలుగు రాష్ట్రాల్లో ఉన్న జర్నలిస్టులపై మీకెందుకు అంత కక్ష అని ప్రశ్నించారు.

➢వాళ్లు ఏమైనా తమరు చేయనిది చెప్పారా? అని నిలదీశారు.

## టీడీపీ ప్రభుత్వం జర్నలిస్టులపై

# కక్ష సాధిస్తోంది

**జర్నలిస్టులపై మీకెందుకు అంత కక్ష?**

**జర్నలిస్టులు ఉగ్రవాదులా?**

**ప్రశ్నించే గొంతుకలపై అక్రమ కేసులు పెడుతున్నారు**



'వాస్తవాలు మాట్లాడితే అంత ఉలుకెందుకు?. బీసీ వర్గానికి చెందిన సీనియర్ జర్నలిస్టుపూడి శ్రీహరి చేసిన తప్పేంటి?. అతనిపై అక్రమ కేసు పెట్టడం ఏంటి?. అతని ఇంట్లో సోదాలు చేయడం ఏంటి?. అతనేమైనా ఉగ్రవాదా?, టెర్రరిస్టా?. మరి మీరు పెడుతున్న పోస్టులకు రోజూ ఎంత మందిని అరెస్ట్ చేయాలి?. తెలంగాణ సీనియర్ జర్నలిస్టు కేవీఆర్‌పై కూడా తప్పుడు కేసులు పెట్టి వేధింపులకు గురిచేయడం జంగిల్ రాజ్ కాదా?. ఇంట్లో తాను లేని సమయంలో తన కుటుంబ సభ్యులను మిగతా 2లో

## 2029 నుంచే మహిళా రిజర్వేషన్ అమలు కావాలని ఆశిద్దాం



⏩తెలుగు రాష్ట్రాల నేతలకు కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అల్పాహార విందు ఇచ్చారు.

⏩ఆంధ్ర నుంచి కేంద్ర మంత్రిగా తెలుగు రాష్ట్రాల నేతలకు ఆతిథ్యం ఇచ్చానని.. ఈ అల్పాహార విందులో ఎటువంటి రాజకీయ కోణం లేదని స్పష్టం చేశారు.

⏩డిసెంబర్ 9 నాటికి హైదరాబాద్ క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉండాలని ఈవీ బస్సులు ఇవ్వాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారని తెలిపారు. మిగతా 2లో

## యు కొత్తపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే కోట్ల





**డోన్ టౌన్, ఏప్రిల్ 18,(సీమ కిరణం న్యూస్):** డోన్ మండలంలోని యు. కొత్తపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న బోధన విధానం, మౌలిక వసతులు, పరిశుభ్రత, అలాగే మధ్యాహ్న భోజన పథకం అమలును సమగ్రంగా పరిశీలించారు. పాఠశాల నిర్వహణలో ఉన్న లోపాలపై సంబంధిత అధికారులతో చర్చించి, వెంటనే సరిదిద్దాలని సూచించారు. విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలన చేసిన ఎమ్మెల్యే కోట్ల






**డోన్ టౌన్, ఏప్రిల్ 18,(సీమ కిరణం న్యూస్):** డోన్ మండలంలోని మల్యాల గ్రామంలో ఉన్న మండల పరిషత్ ఉన్నత పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రాన్ని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న బోధన, మౌలిక వసతులు, పరిశుభ్రత పరిస్థితులను ఎమ్మెల్యే సమగ్రంగా సమీక్షించారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అందుతున్న పోషకాహారం, ఆరోగ్య సేవలు, సదుపాయాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి, సేవల నాణ్యతను మరింత మెరుగుపర్చాలని సూచనలు చేశారు. అంగన్వాడీ కేంద్రంలో ఉపాధ్యాయురాలు గైర్హాజరు కావడంతో ఎమ్మెల్యే గారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరిస్తూ, సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఎంఐ చెరువును పరిశీలించిన అధికారులు



**ప్యాపిలి ఏప్రిల్ 18 సీమ కిరణం న్యూస్ ) :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జల హారతి కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి ఆదేశానుసారం అధికారులు ఏనుగు మర్రి గ్రామ టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ రామకృష్ణ, రాము, సూర్యనారాయణ, పగడాల కృష్ణమూర్తి,శేఖర్, రామ్మోహన్ గౌడ్, కొత్త వెంకటరమణ, భాను ప్రసాద్, రాంభూపాల్ లతో కలిసి శనివారం ఏనుగుమర్రి చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు రైతులను చెరువుకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్నాయ అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జల హారతి కార్యక్రమం రైతులకు ఓ వరమని రైతుల పక్షపాతి సీఎం చంద్రబాబు అని టిడిపి నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## వెండి నాగాభరణం



**శ్రీశైలం, ఏప్రిల్ 18(సీమ కిరణం న్యూస్) :** శుక్రవారం శ్రీశైలం దేవాన స్థానం స్వామి అమ్మవార్లకు యం. నవ్యరవీంద్రారెడ్డి, హైదరాబాద్ వారు అయిదు శిరస్సులతో కూడిన వెండి నాగాభరణాన్ని దేవస్థానమునకు సమర్పించారు. వెండి నాగాభరణం బరువు 2 కేజీల 400 గ్రాములు. ఆలయ ప్రాంగణములోని ఆశీర్వచన మండపములో దాతలు వీటిని అమ్మవారి ఆలయ ప్రధానార్చకులు విజయస్వామి, ఉప ప్రధానార్చకులు యం. శివశంకరయ్య, పర్యవేక్షకులు గంజి రవి, అమ్మవారి ఆలయం ఇన్‌స్పెక్టర్ కె. మల్లికార్జునలకు అందజేశారు. అనంతరం వీరికి తగు రశీదును అందజేసి వేదాశీర్వచనముతో శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలను, ప్రసాదాలు అందజేయడం

# జర్నలిస్టు హెల్త్ స్కీమ్ పొడిగింపు

### జీవో ఎం.ఎస్ నెం. 43 విడుదల

### శ్రీ కేఎస్. విశ్వనాథన్ సంచాలకులు, సమాచార పౌరసంబంధాల శాఖ

వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ 2026-27 ఆర్థిక సంవత్సరానికి పొడిగిస్తూ వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ జీవో యం.యస్ నెం: 43 ను జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ, సంచాలకులు శ్రీ కేవస్ విశ్వనాథన్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున రాష్ట్ర వ్యాప్తంగా అక్రిడిటేషన్లు అమలులో ఉన్న వర్కింగ్ జర్నలిస్టులందరూ ఈ పథకం ప్రీమియం క్రింద రూ. 1250/- www.cfms.ap.gov.in వెబ్ సైట్ ద్వారా ఈ క్రింద తెలిపిన పద్దుకు చెల్లించి లబ్ధి పొందవలసినదిగా సంచాలకులు తెలిపారు. Head of Account: 8342-00-120-01-03-001-001, DDO Code: 2703 0802 003 ప్రీమియం చెల్లించిన జర్నలిస్టులు ఒరిజినల్ చలానా, కొత్తగా దరఖాస్తు చేసుకునే వారు తమ కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, ఫొటోలు, JPG ఫార్మాట్ లో సంబంధిత జిరాక్స్ కాపీలను, విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్, ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ లోని రెండవ ఫ్లోర్ లో ఉన్న సమాచార పౌర సంబంధాల శాఖ, సంచాలకుల కార్యాలయంలోనూ, జిల్లా స్థాయి జర్నలిస్టులు అయితే సంబంధిత జిల్లా కేంద్రాల్లోని సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో అందజేయాల్సిందిగా సంచాలకులు కేవస్ విశ్వనాథన్ తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీం ప్రీమియం రూ.2,500 కాగా ఇందులో జర్నలిస్టు వాటా రూ.1,250, ప్రభుత్వం తన వాటా రూ.1,250 చెల్లిస్తుందన్నారు. జర్నలిస్టు, భార్య/భర్త, పిల్లలు, జర్నలిస్టుపై ఆధారపడిన తల్లిదండ్రులకు ఈ స్కీమ్ వర్తిస్తుందన్నారు.

# యాపదీన్నే గ్రామంలో స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే కోట్ల









**డోన్ టౌన్, ఏప్రిల్ 18,(సీమ కిరణం న్యూస్):** డోన్ మండలంలోని యాపదీన్నే గ్రామంలో స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం భాగంగా "వాటర్ పాజిటివ్ ఆంధ్రా" థీమ్‌తో జలధార జలహారతి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని నీటి వనరులకు జలహారతి నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నీరు జీవనాధారం కావడంతో దాని సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. భూగర్భ జలాలను సంరక్షించడం, వర్షపు నీటిని నిల్వ చేయడం, చెరువులు, కాలువలను పరిరక్షించడం ద్వారా నీటి సమస్యలను తగ్గించవచ్చని **ఎమ్మెల్యే పేర్కొన్నారు.**

అలాగే స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పరిశుభ్రత పెంపొందించడమే కాకుండా, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గ్రామ ప్రజలు, యువత, మహిళా సంఘాలు కలిసి పనిచేస్తే గ్రామ అభివృద్ధి వేగవంతమవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా చెరువుల ప్రక్షాళన మరియు పునరుద్ధరణకు సంబంధించిన ప్రణాళికలను ఎమ్మెల్యే సమీక్షించారు.

# ధర్మవరం గ్రామంలో సీసీ రోడ్డు బోర్లు రచ్చకట్ట ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల





**డోన్ టౌన్, ఏప్రిల్ 18,(సీమ కిరణం న్యూస్):** డోన్ మండలంలోని ధర్మవరం గ్రామంలో నూతనంగా నిర్మించబడిన సీసీ రోడ్డు, బోర్లు మరియు రచ్చకట్ట ప్రారంభోత్సవ కార్యక్రమంఘనంగానిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అభివృద్ధి పనులను ప్రారంభించారు. గ్రామ అభివృద్ధి దిశగా చేపట్టిన ఈ పనులు స్థానిక ప్రజలకు ఎంతో మేలు చేయనున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. గ్రామాల్లో మెరుగైన రహదారులు, తాగునీటి సదుపాయాలు కల్పించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. ధర్మవరం గ్రామ అభివృద్ధికి ఇంకా అవసరమైన పనులను కూడా దశలవారీగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే, భవిష్యత్తులో గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, విద్య, ఆరోగ్యం, తాగునీటి సదుపాయాలు వంటి కీలక రంగాల్లో పురోగతి సాధించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల సహకారం ఉంటే అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామస్తులు ఈ అభివృద్ధి పనుల పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీ శ్రీశ్రీ సర్దార్ బాబా 18వ గంధ మహోత్సవం





### భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు

### పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు శిష్యులు

### భారీగా అన్నదానం

**నెల్లూరు, ఆత్మకూరు, ఏఎస్ పేట ఏప్రిల్ 18(సీమ కిరణం న్యూస్) :** ఏఎస్పేటలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ సర్దార్ బాబా వారి 18వ గంధ మహోత్సవం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఫకీరుల డప్పు వాయిద్యాలు బాణాసంచా పేలుళ్లు పూల పల్లకీలు నవరంగి మేళాలు మధ్య గంధాన్ని కలిపారు . దర్గా సజ్జద సయ్యద్ షా హుల్ హమీద్ గంధాన్ని శ్రీశ్రీశ్రీ సర్దార్ బాబా ఆస్థానం నుంచి తలపై ఉంచుకొని ఊరేగింపుగా వెళ్లారు . శ్రీ సర్దార్ బాబా వారి ఇంటి వద్ద సాంప్రదాయ బద్ధంగా గంధాన్ని గంధ కలిశశీ లో కలిపారు. మొదటగా శ్రీ హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ వారి పెద్ద దర్గాకు తీసుకువెళ్లారు. అక్కడ ప్రార్థనలు అనంతరం తిరిగి దర్గాకు ఉత్తరపు వైపున ఉన్న శ్రీ శ్రీశ్రీ సర్దార్ బాబా దర్గాకు గంధం తీసుకువెళ్లారు. అక్కడ ఆయన సమాధికి గంధం పట్టించి అనంతరం ప్రత్యేక కీర్తనలు పాడారు. అనంతరం భక్తులకు, శిష్యులకు గంధం పంచిపెట్టారు. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులకు భారీగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.



# అంబేద్కర్ జయంతి క్రీడోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ



**పత్తికొండ ఏప్రిల్ 18 సీమ కిరణం న్యూస్) :**పత్తికొండ పట్టణంలోని స్థానిక కన్యక పరమేశ్వర కళ్యాణ మండపంలో డా॥ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఈనెల ఎప్రిల్ 19, 20 తేదీల్లో తిరుపతిలో భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పనతల సురేష్ గారు భాజపా రాష్ట్ర ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించబడనున్న రాష్ట్ర స్థాయి క్రీడోత్సవాల పోస్టర్లను ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర స్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీల పోస్టర్లను పత్తికొండ బిజెపి మండల అధ్యక్షుడు కర్ణం నరేష్ ఆధ్వర్యంలో ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు అర్పణన నరసప్ప చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డా॥ బి.ఆర్. అంబేద్కర్ గారి ఆశయాలను యువతలో విస్తరించేందుకు క్రీడలు ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. యువత క్రీడల ద్వారా శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరచి పత్తికొండకు పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ క్రీడోత్సవాలు యువతలో ఐక్యతను పెంపొందించి సమాజ అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోవర్ధన్ నాయుడు, అధికార ప్రతినిధి బ్రహ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి మాలేఖరి వీరేష్, రఘు, రాఘవేంద్ర, రాజేష్,ఎస్సీ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# పీఎఫ్ ఖాతాదారులకు సూపర్బ్ న్యూస్.. కంపెనీ మారితే నిమిషాల్లోనే పీఎఫ్ బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్.. సింపుల్ ప్రాసెస్ ఇదే..




మీరు ఒక కంపెనీ నుంచి కంపెనీకి మారాలా.. అయితే ఇది మీ కోసమే. మీరు కంపెనీ మారినప్పుడు మీ పీఎఫ్ బ్యాలెన్స్‌ను కూడా కొత్త కంపెనీలోకి బదిలీ చేసుకోవాల్సి ఉంటుంది. ఈపీఎఫ్‌వో వెబ్ సైట్ ద్వారా ఇది సులువుగా చేసుకోవచ్చు. అదెలా అంటే.. ఈపీఎఫ్‌వో విషయంలో ఖాతాదారులకు అనేక అనుమానాలు ఉంటాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగాలు మారడం అనేది సాధారణంగా జరుగుతున్నాయి. ఇలా కంపెనీ నుంచి మరోక కంపెనీకి మారినప్పుడు మీ పీఎఫ్ నిల్వలను కూడా కొత్త కంపెనీలోకి మార్చుకోవాల్సి ఉంటుంది. అప్పుడే డబ్బులను సలువుగా విత్ డ్రా చేసుకోవచ్చు. చాలామంది కొత్త కంపెనీలోకి పీఎఫ్ బ్యాలెన్స్‌ను ట్రాన్స్‌ఫర్ చేసుకోరు. దీని వల్ల క్లెయిమ్స్ సమయంలో ఇబ్బందులు పడుతుంటారు. అయితే ఇది ఎలా చేయాలి..? ఒక కంపెనీ నుంచి మరోక కంపెనీలోకి ట్రాన్స్‌ఫర్ అవ్వడానికి ఎంత టైమ్ పడుతుంది? లాంటి అనేక విషయాలు చూద్దాం.

### ఎన్ని రోజుల సమయం పడుతుందంటే..?

ఈపీఎఫ్‌వో బ్యాలెన్స్‌ను ఒక కంపెనీ నుంచి మరోక కంపెనీకి బదిలీ చేయాలంటే 7 నుంచి 20 రోజుల సమయం పడుతుంది. కేవైసీ పూర్తి చేయకపోవడం, మీ ప్రెజెంట్ ఎంప్లాయర్ ఆమోదించడంలో ఆలస్యం చేయడం లాంటి కారణాల వల్ల కొన్నిసార్లు ఎక్కువ సమయం పట్టే అకకాశముంది. దీంతో మీరు బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్ చేయడానికి రిక్వెస్ట్ పెట్టాక ఒకసారి మీ కంపెనీ హెచ్‌ఆర్‌ని సంప్రదించి సమాచారం అందించండి. దీని వల్ల ప్రాసెస్ మరింత వేగంగా పూర్తవుతుంది. లేకపోతే ప్రక్రియ ఆలస్యం అయ్యే అవకాశముంటుందని చెప్పవచ్చు.

### ప్రాసెస్ ఎలా జరుగుతుందంటే..?

ముందుగా ఈపీఎఫ్‌వో వెబ్ సైట్లోకి వెళ్లి మీ యూఏఎన్ నెంబర్, పాస్ వర్డ్ ఎంటర్ చేసి లాగిన్ అవ్వాలి

ఆ తర్వాత హోమ్ పేజీలో ఆన్ లైన్ సర్వీసెస్ ఎంచుకోవాలి

వన్ మెంబర్-వన్ ఈపీఎఫ్ అకౌంట్ ఆప్షన్ సెలక్ట్ చేసుకోవాలి

మీ వ్యక్తిగత వివరాలు వెరిఫై చేసుకోవాలి

గెట్ డీటైల్స్ బటన్‌పై క్లిక్ చేయాలి. అప్పుడు మీరు ఇంతకముందు పనిచేసిన కంపెనీ వివరాలు వస్తాయి.

పాత కంపెనీ లేదా కొత్త కంపెనీని ఏదొకటి ఎంచుకోవాలి

మీ పీఎఫ్ ఐడీ, యూఏఎన్ నెంబర్ ఇవ్వాలి

గెట్ ఓటీపీపై క్లిక్ చేసి ఓటీపీ నమోదు చేయాలి

ఆ తర్వాత సబ్మిట్‌పై క్లిక్ చేయాలి

### ఇవి చూసుకోండి

మీరు ట్రాన్స్‌ఫర్ చేసుకోవాలంటే మీ యూఏఎన్ నెంబర్ యాక్టివ్‌గా ఉండాలి. యూఏఎన్ నెంబర్‌కు మొబైల్ నెంబర్ లింక్ అయి ఉండాలి. అలాగే ఆధార్, బ్యాంక్ వివరాలు, పాత కంపెనీ ఎగ్జిట్ డేట్ వంటివి నమోదై ఉండాలి. ఇక మీ కేవైసీని ఎంప్లాయర్ అప్రూవ్ చేసి ఉండాలి.

### స్టేటస్ చేసుకోవడం ఎలా..?

మీరు బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్ కోసం రిక్వెస్ట్ పెట్టుకున్నాక స్టేటస్ చెక్ చేసుకోవచ్చు. ముందుగా ఈపీఎఫ్‌వో పోర్టల్‌లోకి లాగిన్ అవ్వాలి. ఆ తర్వాత ఆన్ లైన్ సర్వీసెస్ ఆప్షన్‌లోకి వెళ్లి ట్రాక్ క్లెయిమ్ స్టేటస్‌పై క్లిక్ చేయాలి. పెండింగ్ విత్ ఎంప్లాయర్ అని కనిపిస్తే.. మీ కంపెనీ యాజమాన్యం అనుమతి పొందాక ఓకే అవుతుంది.

# మీకు హెల్త్ ఇన్సూరెన్స్ ఉందా? అయితే ఈ వార్త మీ కోసమే..!




దేశంలో పెరుగుతున్న ఆరోగ్య బీమా సమస్యలైన అధిక ప్రీమియంలు, క్లెయిమ్‌ల ఆలస్యం, బిల్లింగ్ లోపాలను పరిష్కరించేందుకు IRDAI ప్రత్యేక ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఆరోగ్య బీమా సేవలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా అందించడం, చికిత్స ఖర్చులను హేతుబద్ధీకరించడం, చీఎజశ వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను ప్రోత్సహించడం ద్వారా వినియోగదారులకు ఉపశమనం కలిగించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దేశంలో పెరుగుతున్న ఆరోగ్య బీమా సమస్యలకు పరిష్కారం చూపే దిశగా కీలక ముందడుగు పడింది. పాలసీదారులు ఎదుర్కొంటున్న అధిక ప్రీమియంలు, క్లెయిమ్‌ల ఆలస్యం, ఆసుపత్రి బిల్లింగ్ లోపాలపై స్పందిస్తూ ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఒక ప్రత్యేక ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. సంక్షోభ సమయాల్లో ఆరోగ్య బీమా సేవలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా అందించడమే ఈ కమిటీ ప్రధాన లక్ష్యంగా ప్రకటించింది. ప్రస్తుతం వినియోగదారులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలలో ఆసుపత్రి బిల్లింగ్ విధానం ఒకటి. ఒకే రకమైన చికిత్సకు ఆసుపత్రుల మధ్య భారీ వ్యత్యాసం ఉండటం, బీమా ఉన్నవారికి అధిక ఛార్జీలు విధిస్తున్నారనే అభిప్రాయం పెరగడం వంటి అంశాలను ఈ కమిటీ పరిశీలించనుంది. చికిత్స ఖర్చులను హేతుబద్ధీకరించడం, టారిఫ్‌లలో ఏకరూపత తీసుకురావడం ద్వారా వినియోగదారులకు ఉపశమనం కలిగించే ప్రయత్నం జరుగుతోంది. ఇక క్లెయిమ్‌ల పరిష్కారంలో జాప్యాలు, నిబంధనలపై స్పష్టత లేకపోవడం వంటి సమస్యలను అధిగమించేందుకు డిజిటల్ మార్గాలను ప్రోత్సహిస్తున్నారు. ముఖ్యంగా నేషనల్ హెల్త్ క్లెయిమ్స్ ఎక్స్ఛేంజ్ (చీఎజశ) వంటి ప్లాట్‌ఫారమ్‌ల వినియోగాన్ని విస్తరించాలనే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. దీని ద్వారా క్లెయిమ్ ప్రాసెస్ వేగవంతమై, మోసాలను కూడా తగ్గించవచ్చని భావిస్తున్నారు. అలాగే కాన్ఫెడరేషన్ అఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సూచనల మేరకు, బీమా సంస్థలు, ఆసుపత్రుల మధ్య ఉమ్మడి ప్రవర్తనా నియమావళిని అమలు చేయాలనే ప్రతిపాదన కూడా ముందుకు వచ్చింది. ఇది అమల్లోకి వస్తే బిల్లింగ్ వివాదాలు తగ్గి, రోగుల డిశ్చార్జ్ ప్రక్రియ సులభతరం కానుంది. నిపుణుల ప్రకారం ఈ చర్యల ప్రధాన లక్ష్యం ఆరోగ్య బీమాను మరింత అందుబాటులోకి తీసుకురావడం, సాధారణ ప్రజలకు అర్థమయ్యే విధంగా సరళీకరించడం. దీర్ఘకాలంలో ప్రీమియంలను నియంత్రణలో ఉంచడం, పాలసీలను సులభతరం చేయడం ద్వారా ఆరోగ్య బీమాపై ప్రజల విశ్వాసాన్ని పెంచడం లక్ష్యంగా ఉంది. మొత్తంగా ఈ కొత్త కమిటీ చర్యలు అమల్లోకి వస్తే ఆరోగ్య బీమా రంగంలో పారదర్శకత పెరిగి, వినియోగదారులకు గణనీయమైన ఉపశమనం లభించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ట్రైన్ మిస్ అయ్యే ఛాన్స్ ఉండదు.. అరగంట ముందు కూడా స్టేషన్ మార్చుకోవచ్చు సింపుల్‌గా ఇలా చేయండి..



రైలు ప్రయాణికుల కోసం రైల్వేశాఖ మరో కీలక నిర్ణయం తీసుకుంది. బోర్డింగ్ రూల్స్‌లో కీలక మార్పులు చేసింది. ఇప్పటివరకు 24 గంటల ముందు మాత్రమే బోర్డింగ్ స్టేషన్‌ను మార్చుకునే అవకాశం ఉండేది. అయితే ఇప్పుడు అరగంట ముందు కూడా మార్చుకునే వెసులుబాటు ఉంది. ప్రయాణికులకు రైల్వేశాఖ భారీ శుభవార్త అందించింది. ప్రయాణికుల కోసం రైల్వేశాఖ అనేక కొత్త నిర్ణయాలు తీసుకుంది. మెరుగైన సేవలతో పాటు ప్రయోజనం చేకూర్చే అనేక నిర్ణయాలకు శ్రీకారం చుడుతోంది. ప్రయాణికులు పడుతున్న సమస్యలకు చెక్ పెట్టే దిశగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా టికెట్, బోర్డింగ్ రూల్స్ వంటి వాటిల్లో భారీ మార్పులు చేస్తోంది. ఇప్పటికే టికెట్ క్యాన్సిలేషన్ రూల్స్‌లో ఇటీవల మార్పులు చేయగా.. తాజాగా బోర్డింగ్ రూల్స్ మార్చింది. ఈ కొత్త రూల్స్ ఏంటో చూద్దాం.


### 30 నిమిషాల ముందు కూడా ఛేంజ్

ఇప్పటివరకు ట్రైన్ బయల్దేరడానికి కొన్ని గంటల ముందు మాత్రమే బోర్డింగ్ స్టేషన్ మార్చుకునే అవకాశముంది. కానీ ఇప్పుడు ట్రైన్ బయల్దేరే 30 నిమిషాల ముందు కూడా బోర్డింగ్ రైల్వే స్టేషన్ మార్చుకోవచ్చు. ఈ మేరకు కొత్త సదుపాయాన్ని ఐఆర్‌సీటీసీ తీసుకొచ్చింది. ట్రాఫిక్, చివరి నిమిషాల్లో ఏదైనా కారణాల వల్ల ట్రైన్ ఆలస్యమైన సమయంలో ట్రైన్ ఎక్కాల్సిన స్టేషన్ మార్చుకోవచ్చు. ఐఆర్‌సీటీలో టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులకు మాత్రమే ఇది అమల్లో ఉంటుంది. అయితే ఒక్కసారి బోర్డింగ్ స్టేషన్ మార్చుకున్న తర్వాత ఆ స్టేషన్‌కి వెళ్లి ఖచ్చితంగా ట్రైన్ ఎక్కాల్సి ఉంటుంది. లేకపోతే మీ టికెట్ రద్దు అయ్యే అవకాశం ఉంటుంది.

### ఐఆర్‌సీటీసీ ద్వారా ఇలా..

కొంతమంది చివరి నిమిషంలో ట్రైన్ మిస్ అవుతున్నారు. బోర్డింగ్ స్టేషన్ మార్చుకునే సదుపాయం వల్ల ట్రైన్ మిస్ అవ్వడం లాంటివి కాస్త తగ్గనున్నాయి. గతంలో 24 గంటల ముందు మాత్రమే బోర్డింగ్ స్టేషన్ మార్చుకునే అవకాశం ఉండేది. ఇప్పుడు దానికి 30 నిమిషాలకు తగ్గించారు. మీరు ఐఆర్‌సీటీసీ వెబ్ సైట్, యాప్ లేదా స్టేషన్లలోని కౌంటర్ల వద్ద బోర్డింగ్ స్టేషన్ మార్చుకోవచ్చు. చివరి నిమిషంలో ప్రయాణాలను సులభతరం చేయడంలో రైల్వేశాఖ తీసుకున్న ఈ కొత్తనిర్ణయం ఉపయోగపడనుంది. కన్ఫార్మ్‌డ్ లేదా ఆర్ఏసీ టికెట్ ఉన్నప్పుడు మాత్రమే బోర్డింగ్ స్టేషన్ మార్చుకోవచ్చు. మీరు ఒకవేళ మార్చుకుంటే తొలి చార్ట్‌లో పేరు కనిపించదు. ట్రైన్ బయల్దేరడానికి ముందు రూపొందిచందే సెకండ్ ఛార్ట్‌లో పేరు ఉంటుంది. ఒక టికెట్‌కు ఒకసారి మాత్రమే బోర్డింగ్ స్టేషన్ మార్చుకోవచ్చు. ఆర్‌సీటీసీ ఫ్ల?ట్‌ఫామ్‌లో మీ టికెట్ కింద చేంజ్ బోర్డింగ్ పాయింట్ అనే ఆప్షన్ల ఉంటాయి. దీనిని క్లిక్ చేస్తే సరిపోతుంది.

# మీ పాన్ కార్డు ద్వారా వేరేవాళ్లు లోన్ పొందారా..? ఈ చిన్న ట్రిక్‌తో వెంటనే తెలుసుకోవచ్చు..




మీరు పాన్ కార్డులను వేరేవారికి ఇస్తున్నారా..? లేదా పాన్ కార్డు కాపీలను అందిస్తున్నారా..? అయితే జాగ్రత్తగా ఉండాల్సిందే. పాన్ కార్డులను ఉపయోగించి సైబర్ నేరగాళ్లు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుంటున్నారు. దీంతో మీ పాన్ కార్డులు దుర్వినియోగం కాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనేది చూద్దాం. ఇటీవల ఆర్థిక మెసాలు పెరిగిపోతున్నాయి. కొంతమంది సైబర్ మోసగాళ్లు ఇతరుల ఆధార్, పాన్ కార్డు లాంటి డాక్యుమెంట్స్ సంపాదించి నేరాలకు పాల్పడుతున్నారు. పాన్ కార్డు సాయంతో రుణాలు తీసుకుంటున్నారు. ఆధార్, పాన్ లాంటి వ్యక్తిగత ధృవీకరణ పత్రాలను ఎక్కడబడితే అక్కడ ఇవ్వకూడదని ప్రభుత్వాలు, పోలీసులు ఎప్పటికప్పుడు హెచ్చరిస్తున్నారు. దీని వల్ల మోసగాళ్లు ఈ పత్రాలతో దుర్వినియోగానికి పాల్పడే అవకాశముంది. దీంతో మీ పాన్ కార్డును ఇతరులు దుర్వినియోగం చేయకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి..? అనే విషయాలు చూద్దాం.

### క్రెడిట్ రిపోర్ట్ చెక్ చేస్కోండి

మీ క్రెడిట్ రిపోర్టును ఎప్పటికప్పుడు చెక్ చేసుకోండి. దీనిని మీరు అలవాటు చేసుకోవాలి. సిబిల్ వెబ్ సైట్ ద్వారా ఏడాదికి ఒకసారి ఉచితంగా క్రెడిట్ రిపోర్ట్ పొందవచ్చు. ఇక బ్యాంకింగ్, ఎన్‌ఎఫ్‌బీసీ సంస్థల నుంచి కూడా క్రెడిట్ రిపోర్ట్ ఉచితంగా యాక్సెస్ చేయవచ్చు. మీ పాన్, మొబైల్ నెంబర్ ఉపయోగించి క్రెడిట్ రిపోర్ట్ చూసుకోవచ్చు. క్రెడిట్ రిపోర్టులో మీరు తీసుకున్న రుణాలు అన్నీ కనిపిస్తాయి. మీకు సంబంధం లేకుండా ఏదైనా లోన్ తీసుకున్నట్లు కనిపిస్తే వెంటనే క్రెడిట్ బ్యూరోకు ఫిర్యాదు చేయండి. మీ పాన్ నెంబర్ ఉపయోగించి ఎవరైనా రుణం తీసుకున్నట్లు మీకు అనిపిస్తే బ్యాంక్‌కి వెళ్లి ఫిర్యాదు చేయండి. దీని వల్ల బ్యాంక్ సిబ్బంది చర్యలు తీసుకుంటారు.

### పాన్ దుర్వినియోగం అయితే..

మీ పాన్ కార్డుపై వేరేవారు రుణం తీసుకుంటే.. పాన్ నెంబర్ మీదే కాబట్టి మీరే రుణం కట్టాల్సి ఉంటుంది. దీని వల్ల మీ క్రెడిట్ స్కోర్ కూడా భారీగా తగ్గుతుంది. దీని వల్ల మీకు భవిష్యత్తులో రుణాలు వచ్చే పరిస్థితి ఉండదు. దీంతో మీరు భవిష్యత్తులో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారు. పాన్ కార్డు ఎవరికైనా ఇచ్చేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. పాన్ కార్డు కాపీలను ఎవరికి పడితే వారికి ఇబ్బకూడదు. సైబర్ నేరగాళ్లు మీ పేరుపై నకిలీ పాన్ కార్డులు సృష్టించి మోసాలకు పాల్పడే అవకాశం కూడా ఉంది. దీంతో మీ పాన్ కార్డు ద్వారా జరిగే లావాదేవీలను ఎప్పటికప్పుడు క్రెడిట్ రిపోర్ట్ ద్వారా చెక్ చేసుకోండి.

# వెండి ధరలపై షాకింగ్ న్యూస్.. వారం రోజుల్లో ఎంత పెరిగాయో తెలుసా..?












బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. గత వారం రోజుల్లో భారీగా పెరుగుదల నమోదు చేశాయి. ఇరాన్-ఇజ్రాయెల్ కాల్పుల విరమణ ఒప్పందంపై గందరగోళ పరిస్థితి నెలకొంది. దీంతో పాటు డాలర్ బలహీనపడిపోయింది. దీంతో బంగారం, వెండి వైపు పెట్టుబడులు వస్తుండటంతో ధరలు పెరుగుతున్నాయి.

బంగారం, వెండి ధరలు గత కొద్దిరోజులుగా పుంజుకుంటున్నాయి. గత వారం రోజులుగా ధరలు భగ్గుమంటున్నాయి. గోల్డ్ రేట్లు అధికంగా ట్రేడ్ అవుతోండగా.. వెండి ధరలు కూడా భారీగా పెరుగుదల నమోదు చేశాయి. అంతర్జాతీయ మార్కెట్లో అనిశ్చితి, అమెరికా డాలర్ బలహీనపడటం కూడా ధరల పెరుగుదలకు కారణంగా విశ్లేషకులు చెబుతున్నారు. గత వారం రోజుల్లో సిల్వర్ ధరలు ఎలా ఉన్నాయనేది చూద్దాం.

### 1 / 5

వారం రోజుల్లో వెండి ధరలు బలంగా పుంజుకున్నాయి. ఇరాన్-ఇజ్రాయెల్ కాల్పుల విరమణ ఒప్పందంపై అనిశ్చితి నెలకొనడం ధరలు పెరుగుదలకు దోహదపడింది. ఇక అమెరికా డాలర్ బలహీనపడటంతో పెట్టుబడిదారుల దృష్టిని వెండి ఆకర్షించింది. ఈ రెండు అంశాలు వెండి పెరుగుదలకు అనుకూలంగా మారాయి.

### 2 / 5

వారం రోజుల్లో కేజీ వెండిపై రూ.10 వేలు పెరిగింది. వెండి దాదాపు 4 శాతంకిపైగా పెరిగింది. ఏప్రిల్ 5వ తేదీన కిలో వెండి హైదరాబాద్‌లో రూ.2.55 లక్షలుగా ఉండగా.. ఏప్రిల్ 6వ తేదీన రూ.5 వేలు పెరిగి రూ.2.60 లక్షలకు చేరుకుంది. ఇక 7వ తేదీన రూ.2.55 లక్షలు, 8వ తేదీన రూ.2.65 లక్షలు, ఏప్రిల్ 9న రూ.2.60 లక్షలు, ఏప్రిల్ 10న రూ.2.65 లక్షలుగా ఉంది.

### 3 / 5

ఏప్రిల్ 11న రూ.2.65 లక్షలు, ఏప్రిల్ 12న రూ.2.65 లక్షలుగా ఉంది. అంటే వారం రోజుల్లో రూ.10 వేలు పెరిగింది. ఇక సిల్వర్ ధరలు ఒకరోజు తగ్గుతుండగా.. తర్వాత రోజు పెరుగుతున్నాయి. ఇక బంగారం ధరలు కూడా వారం రోజుల్లో పెరిగాయి. గోల్డ్ రేటు రూ.3800 మేర పెరిగింది. ఇరాన్-ఇజ్రాయెల్ కాల్పుల విరమణపై రోజుకో ట్విస్ట్ వస్తుండటంతో పెట్టుబడిదారులు సురక్షిత పెట్టుబడులపై వైపు చూస్తున్నారు.

### 4 / 5

ఈ క్రమంలో బంగారం, వెండి డిమాండ్‌పై పెరుగుదల ఒత్తిడిని కల్గిస్తోంది. ఇక డాలర్ బలపడితే పెట్టుబడిదారులు దాని నుంచి తమ పెట్టుబడులను మళ్లించేవారు. అయితే డారల్ బలహీనపడితే బంగారం, వెండిపై పెట్టుబడులు పెడతారు. దీంతో వల్ల వీటి ధరలు పెరుగుతాయి.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2018/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com